అదానీని కాపాడడమే మోడీ లక్ష్యం

- పరిహారం ఇచ్చాకే పోలవరం కట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు
- ఏజెన్సీ జిల్లా ఏర్పాటుపై ఇక పోరుబాట : మంతెన సీతారాం
- ఏలూరు జిల్లా మహాసభ సందర్భంగా ప్రదర్శన, బహిరంగ సభ

ప్రదర్శన అగ్రభాగాన మహిళలు

బహిరంగ సభలో అభివాదం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి – ఏలూరు ప్రతినిధి

అదానీని కాపాడడమే మోడీ లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు విమర్శించారు. గడిచిన పదేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా మోడీ చేశారా? అని ప్రశ్నించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే సంస్కృతి అంటూ దేశాన్ని చిన్నాభిన్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. 22 మంది ఎంపిలతో మోడీకి చంద్రబాబు ఆక్సిజన్ ఇస్తున్నారని, అయితే పోలవరం నిర్వాసితుల గురించి మాత్రం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఇది జాతీయ ప్రాజెక్టు అని, పునరావాసం కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. రూ.35 వేల కోట్లు ఉంటే తప్ప పునరావాసం పూర్తి కాదన్నారు. ఖనిజ, వృక్ష సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని వివరించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే బానిసలా బతకాల్సి వస్తుందన్నారు. మూడు రోజులపాటు జరగనున్న సిపిఎం ఏలూరు జిల్లా 26వ మహాసభలో భాగంగా తొలిరోజు శుక్రవారం మండల కేంద్రమైన బుట్టాయగూడెం శివారు కన్నాపురం రోడ్డులోని పెట్రోలు బంకు నుంచి సినిమా హాలు సెంటర్ వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. గిరిజన నృత్యాలు, విల్లంబుల ప్రదర్శన, నాయకుల నినాదాలతో ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా సినిమా హాలు సెంటర్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథులుగా వి.ఉమామహేశ్వరరావుతోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పాల్గొన్నారు. వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... తమకు తామే మంచి ప్రభుత్వం అని టిడిపి కూటమి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించుకుంటుందని, సూపర్ సిక్స్‌లో భాగమైన ఉచిత బస్సు వంటివేమీ అమలు కాలేదని అన్నారు. రోడ్లు బాగు చేయమంటే టోలు గేటు పెట్టి తోలు తీస్తామంటున్నారని వ్యాఖ్యానించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి రూ.13 వేల కోట్లు భారం వేశారని, మరో రూ.ఐదు వేల కోట్లు వడ్డింపునకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. రూ.మూడు లక్షల కోట్లు విలువ చేసే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని రూ.పది వేల కోట్లుకు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అంచనాలు, డిజైన్ల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడుతున్నాయే తప్ప సర్వం కోల్పోతున్న లక్షలాది మంది నిర్వాసితుల పునరావాసం గురించి మాట్లాడడం లేదని, నిర్వాసితులకు పునరావాసం కల్పించిన తర్వాత ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. మంతెన సీతారాం మాట్లాడుతూ.. పోలవరం, రంపచోడవరం నియోజకవర్గాలను కలిపి కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని త్వరలో ఉద్యమించనున్నామన్నారు. ఆదివాసీల భూ ఉద్యమం 30 ఏళ్లుగా సజీవంగా ఉందని, మున్ముందు కూడా అలానే ఉంటుందని తెలిపారు. భూమే అన్ని సమస్యలకూ పరిష్కారమన్నారు. భూమే అన్ని సమస్యలకూ పరిష్కారమన్నారు. ఇప్పటి వరకూ 20 శాతం భూమి గిరిజనులకు దక్కిందని, మిగిలింది కూడా పోరాటాల ద్వారా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీలో యువత భూ ఉద్యమాల దిశగా ఆలోచించాలన్నారు. భూమి ఉంటే చదువు, ఇల్లు అన్నీ సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, తెల్లం రామకృష్ణ, మొడియం నాగమణి, జి.రాజు, జిల్లా నేతలు పాల్గొన్నారు.

కాకినాడకు స్విగ్గీ బోల్డ్ సేవ విస్తరణ

ప్రజాశక్తి – బిజినెస్ బ్యూరో

అహార ఉత్పత్తుల డెలివరీ వేదిక స్విగ్గీ తన 10 నిమిషాల్లో ఫుడ్ డెలివరీ సర్వీసు బోల్ట్‌ను కాకినాడకు విస్తరించినట్లు తెలిపింది. ఈ నగరంలోని ప్రముఖ రెస్టారెంట్‌లు క్యుఎస్ఆర్‌ల నుండి ఇకపై అత్యంత వేగంగా ఆహారాన్ని డెలివరీ చేయనున్నట్లు స్విగ్గీ ప్రాంతీయ ప్రతినిధి సిద్ధార్థ బాకో పేర్కొన్నారు. తమ సంస్థ దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 400 పైగా నగరాలు, పట్టణాలకు బోల్ట్ సేవలను విస్తరించిందన్నారు. 40,000 కంటే ఎక్కువ రెస్టారెంట్‌ల నుండి 10 లక్షల వస్తువులను డెలివరీ చేస్తోందన్నారు. కాకినాడలోని కస్టమర్లు నగరంలోని 106 రెస్టారెంట్లలోని మూడు వేల వంటకాలను ఎంచుకోవడానికి వీలుందన్నారు.

గిరిజన గురుకులాల్లోని అవుట్‌సోర్సింగ్ టీచర్లను కాంట్రాక్టులోకి మార్చాలి

- ముఖ్యమంత్రికి సిపిఎం లేఖ

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

గిరిజన సంక్షేమ గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ టీచర్లను కాంట్రాక్టులోకి మార్చాలని, వేతనాలు పెంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 161 గిరిజన సంక్షేమ గురుకులాల్లో 1,653 మంది అవుట్‌సోర్సింగ్ టీచర్లు దాదాపు పదేళ్లుగా సేవలందిస్తున్నారని, వీరంతా అవుట్‌సోర్సింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది కన్నా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర విద్యారంగంలో ఏ ఇతర విభాగంలోనూ అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో బోధనా సిబ్బంది లేరని, గిరిజన సంక్షేమ గురుకులాల్లోనే అవుట్‌సోర్సింగ్ విధానాన్ని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని, 2022 పిఆర్‌సి ప్రకారం మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అవుట్‌సోర్సింగ్ టీచర్లు నవంబరు 16 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై జోక్యం చేసుకుని వారి సమస్యలు పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం

- భారాలకు నిరసనగా బిల్లుల దహనం

ప్రజాశక్తి–యంత్రాంగం

ట్రూ అప్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో ప్రజలపై భారాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పలు జిల్లాల్లో విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ భారాలను ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలతో పాటు అదానీతో విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విజయనగరంలోని కోట జంక్షన్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ.. ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ట్రూ ఆప్ ఛార్జీల పెంపు ఉపసంహరించుకునే వరకు ఉద్యమిస్తామని, ప్రజలంతా ఈ పోరాటంలో పాల్గొనాలని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ, అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం బంగారమ్మపాలెంలో, పల్నాడు జిల్లాలో కరెంటు బిల్లులను దహనం చేశారు. పిడుగురాళ్ల, సత్తెనపల్లి, చిలకలూరిపేటలో విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. అమరావతిలో అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ బిల్లులను తగులబెట్టారు. కేంద్ర ప్రభుత్వం చేసిన విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలని, విద్యుత్ స్కామ్‌లో బాధ్యులైన ఆదానీని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం తిమ్మయ్యగుంట గ్రామంలో విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. కర్నూలు (శ్రీరామనగర్, కర్నూలు న్యూ సిటీ పరిధిలోని కల్లూరు 84, 85 సచివాలయాల ఎదుట కరెంటు బిల్లులను తగులబెట్టారు. పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల ఆందోళనలు చేపట్టి విద్యుత్ బిల్లులు దహనం చేశారు. ఆచంట, తాడేపల్లిగూడెం, ఆకివీడు, పెంటపాడుతోపాటు యలమంచిలి మండలం బాడవ, పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెర్వు గ్రామాల్లో ఈ నిరసనలు సాగాయి.

పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో విద్యుత్ బిల్లులను దహనం చేస్తున్న నాయకులు, స్థానిక ప్రజలు

ఎవరిని 'రీ సెటిల్' చేస్తారు?

- అమరావతి రైతుల్లో చర్చ
- ప్రజాశక్తి కథనంతో కలకలం

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

సిఆర్‌డిఏ పరిధిలో ప్రభుత్వం తీసుకొచ్చిన రీసెటిల్‌మెంట్ పాలసీ డ్రాఫ్ట్‌పై 'రాజధానిలో బ్యాంకు షరతులు' శీర్షికతో ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్తా కథనం రైతుల్లో కలకలం రేపింది. రాజధాని ప్రాంతంలోని గ్రామాల్లో శుక్రవారం ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. కొత్తగా రీసెటిల్‌మెంట్ పాలసీని ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చిందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వం రూపొందించిన డ్రాఫ్ట్‌ను లోతుగా పరిశీలించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొత్తగా వచ్చే ప్రాజెక్టులకు భూములు తీసుకునే విషయమే అయితే పూలింగు, లేదా నెగోషియబుల్ పాలసీ ఉందని, కొత్తగా రీసెటిల్‌మెంట్ విధానం ఎందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు. రీసెటిల్ అంటేనే నివాస ప్రాంతాన్నిగానీ, లేదా ప్రజలను గానీ వేరే ప్రాంతానికి తరలించడమేనని, ప్రస్తుతం రాజధానిలో ఎవరిని తరలించడానికి ఈ పాలసీని తీసుకొచ్చారో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు. దీనిపై సిఆర్‌డిఏ అధికారులు ఇప్పటి వరకూ కనీస చర్చ కూడా పెట్టలేదని పలువురు ప్రజాశక్తికి తెలిపారు. ఇప్పటికే భూములన్నీ ఇచ్చేశామని, రైతులకు వచ్చిన ప్లాట్లనూ ప్రాజెక్టుల కోసం తీసుకుంటే, అంతే భూమిని వేరేచోట ఇస్తామనే విధంగా పాలసీలో పొందుపరిచారని, అంటే ఎక్కడో సుదూరంగా ఇస్తే ఎలా అని వారు అడుగుతున్నారు. ఇంత అర్జంటుగా సెటిల్‌మెంట్ పాలసీ ఎందుకు తెచ్చారో కూడా చెప్పడం లేదని, బహిరంగ చర్చలో చెప్పేటట్లయితే ముందుగానే వారనుకున్న నిర్ణయాలు చెప్పేసి ఆమోదించినట్లు రాసుకుంటారని, దీనివల్ల రైతులకు, రాజధాని ప్రజలకు నష్టం జరుగుతుందనే అభిప్రాయం వారిలో ఉంది.

కొత్తగా ఏర్పాటు చేసే రోడ్లు, రైలు మార్గాలు, అంతర్జాతీయస్థాయిలో ప్రైవేటు డెవలపర్లకు ఇచ్చే ప్రాజెక్టులు రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లలోనే ఉంటాయని, వాటిని తీసుకోవడం, ఎక్కడైనా గ్రామాల్లో అడ్డుగా ఉన్న ఇళ్లను తొలగించడం వంటి పనుల కోసమే దీన్ని తెచ్చారని అంటున్నారు. అదే జరిగితే కొందరు సర్వం కోల్పోతారని, అది ఎంతవరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం కోసం తాము పోరాడామని, ఇప్పుడు తమకోసం తాము పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందనే అభిప్రాయం వారిలో వ్యక్తమవుతోంది. ప్రపంచబ్యాంకు షరతుల ప్రకారం ఈ విధానాన్ని తీసుకురావడమంటే ఖచ్చితంగా అమలు చేసి తీరుతారని అంటున్నారు.

పిఎం జన్‌మన్ యూనిట్ ధర పెంచాలి

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

ప్రత్యేకంగా వెనుకబడిన ఆదివాసీ తెగలు (పివిజిటి) అభివృద్ధికి 2023 నవంబర్లో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం జన్‌మన్) కింద ఇళ్ల నిర్మాణ విలువను రూ.5 లక్షలకు పెంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుక్రవారం లేఖ రాశారు. ఈ పథకం కింద రాష్ట్రంలో కొండు, పోర్జ, గబద, చెంచు, కొండరెడ్డి, సవర, తోటి (పివిజిటి) తెగలు అర్హులని, వీరంతా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉన్నారని తెలిపారు. జన్‌మన్ పథకంలో పేర్కొన్న 12 రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలని కోరారు. పివిజిటి తెగల అభివృద్ధికి గత ప్రభుత్వాలు అమలు చేసిన కన్జర్వేషన్ కమ్ డెవలప్‌మెంట్ (సిసిడిపి) స్థానంలో పిఎం జన్‌మన్ పథకం అమలుకు ప్రభుత్వం పూనుకున్నదని, ఒక ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలు నిర్ధారించి పథకం అమలు చేస్తోందని తెలిపారు. అత్యంత వెనుకబడిన మారుమూల ప్రాంతాల్లో కొండలపై నివసించే పివిజిటి తెగలకు ఇంటి నిర్మాణం తీవ్రమైన భారమని పేర్కొన్నారు. మార్కెట్లో రవాణా ఖర్చులతో ఇసుక ధర పెరిగిందని, పివిజిటి తెగలు అడవిపై ఆధారపడి జీవిస్తున్న వారికి కనీసం కూలికెళ్లి డబ్బులు కూడబెట్టి ఇల్లు నిర్మించుకునే అవకాశం కూడా ఏజెన్సీ ప్రాంతంలో లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయించిన రూ.2.39 లక్షలతో ఇంటి నిర్మాణం సాధ్యం కాదని, పెరిగిన ధరలకు అనుగుణంగా యూనిట్ కాస్ట్‌ను రూ.5 లక్షలకు పెంచాలని కోరారు.

వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నా.. నేటికీ పెద్దలు ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిన దాఖలాల్లేవన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6ను సూపర్-7గా మార్చాలని, అన్ని గ్రామాల్లో వ్యవసాయ కార్మిక కుటుంబాలకు సరిపడా ఉపాధి పనులు కల్పించి వలసలను అరికట్టాలని డిమాండ్ చేశారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా వ్యవసాయ రంగంలో పెద్దయెత్తున యాంత్రీకరణ ప్రవేశపెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా ఉన్న వ్యవసాయ కార్మికుల సమస్యలు, సంక్షేమ బోర్డు గురించి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఎక్కడా చర్చించినట్లు దాఖలాల్లేవన్నారు.

విజయవాడలో వైసిపి నేతల అరెస్టు

ప్రజాశక్తి–విజయవాడ : రైతులకు, ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వైసిపి చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారి తీసింది. కలెక్టరేట్‌కు వినతిపత్రాలు ఇచ్చేందుకు వెళ్తున్న వైసిపి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. పలువురిని ముందస్తు హౌస్ అరెస్టు చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ నేతృత్వంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల రైతులతో కలిసి వైసిపి శ్రేణులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరాయి. మ్యూజియం రోడ్డు వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, వైసిపి నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ర్యాలీకి బయలుదేరిన అవినాష్‌ను మొగల్‌రాజుపురంలోని నైస్ బార్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణును ఇంటి నుంచి బయటకు రానీవ్వకుండా అడ్డుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, పిఎసి సభ్యులు షేక్ ఆసిఫ్, అవుతు శ్రీనివాసరెడ్డి .కార్పొరేటర్లు, కొందరు మహిళా నేతలను పోలీసులు అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం, నున్న, అజిత్‌సింగ్ నగర్ పోలీసు స్టేషన్లకు తరలించారు. పోలీసుల తీరుకు నిరసనగా మ్యూజియం రోడ్డు వద్ద మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజారెడ్డి రోడ్డుపై బైఠాయించారు. మేయర్, డిప్యూటీ మేయర్లను అరెస్ట్ చేసి గవర్నర్‌పేట స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల కళ్లుగప్పి గోడ దూకి కలెక్టరేట్‌లోకి వెళ్లారు. అప్రమత్తమైన పోలీసులు డిఆర్‌ఒను కలవనీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. తాము వినతి పత్రం ఇచ్చి తీరాల్సిందేనంటూ పట్టుపట్టడంతో ఇందుకు పోలీసులు అనుమతించారు. దీంతో వారుడిఆర్‌ఒకు వినతి పత్రం అందజేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యేలా చూడాలని కోరారు.

వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పినిన్‌సులా బిజినెస్ పార్క్, గణ్‌పత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్టీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోనిరూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే"** మరియు **"ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 17-01-2025న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని **ఇ-వేలం** ద్వారా **సదరు 17-01-2025న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. **ఇ-వేలం**లో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్టీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద **16-01-2025న సా.5.00 గం.ల వరకు లేదా ముందుగా** టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీత(లు) / చట్టబద్ధ వారుసులు / చట్టబద్ధ ప్రనినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం	ఈ తేది నాటికి బాకీపడిన మొత్తం
2.	10456846	శ్రీ కొల్లా రమేష్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి బాంధవి కొల్లా (సహ-రుణగ్రహీత)	Rs. 61,72,178/- & 25.07.2019	రూ.30,00,000/- (రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే)	రూ.3,00,000/- (రూపాయలు మూడు లక్షలు మాత్రమే)	భౌతికంగా	06.12.2024 నాటికి రూ.1,34,16,203/- (రూపాయలు ఒకకోటి ముప్పైనాలుగు లక్షల పదహారువేల రెండువందల మూడు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు రిజిస్ట్రీ, ఏలూరుమున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, ఏలూరు టౌన్, తంగెళ్ల మూడి ప్రాంతం, ఏటిగట్టురోడ్డు, ఎన్.పి.వార్డు, టి.ఎస్.నెం.687, 688, తర్వాత సబ్ డివిజన్ టి.ఎస్.నెం.687/1 భాగం, (దక్షిణం నుండి రెండవ భాగం) ప్రకారం ఎక 0-79 సెంట్ల విస్తీర్ణం ప్లాట్లు& రోడ్లుగా విభజించబడినది మరియు అందులోని 399.33 చ.గ.లు లేదా 333.89 చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ సైట్. **ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం:** రెడ్డి దుర్గా ప్రసాద్‌కు చెందిన సైటు, **దక్షిణం:** విక్రేతకు చెందినమిగిలిన స్థలం, **తూర్పు:** మొహమ్మద్ షౌకత్ పాషాకు చెందిన సైట్, **పడమర:**18 అ.ల ఉమ్మడి మార్గం.

5.	TCHHL04 530001000 86583	శ్రీ దుర్గప్రసాద్ రెడ్డి	రూ. 39,67,542/- (రూపాయలు ముప్పైతొమ్మిది లక్షల అరవైఏడువేల ఐదువందల నలభైరెండు మాత్రమే) & 09-06-2023	రూ.20,00,000/- (రూపాయలు ఇరవైలక్షలు మాత్రమే)	రూ.2,00,000/- (రూపాయలు రెండు లక్షలు మాత్రమే)	భౌతికంగా	06.12.2024 నాటికి రూ.48,88,586/- (రూపాయలు నలభైఎనిమిది లక్షల ఎనభైఎనిమిదివేల ఐదువందల ఎనభైఆరుమాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు రిజిస్ట్రీ, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, ఏలూరుటౌన్, తంగెళ్ల మూడి ఏరియా, యేటిగట్టు రోడ్, ఎన్.పి.వార్డు, టి.ఎస్.నెం.687, 688, తరువాత సబ్ డివిజన్ ప్రకారం, టి.ఎస్.నెం.687/1, ఎక 0.79 సెంట్ల విస్తీర్ణంలోగల స్థలం రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.8241/2018 ఆధారంగా శ్రీ రెడ్డి దుర్గప్రసాద్ వారిపేరునగల ఖాళీ సైట్‌గల డోర్ నెం.16ఏ-14-1/1తో 524.4.0 చ.గ.లు లేదా 167.626 చ.మీ.లకుగాను 200చ.గ.ల విస్తీర్ణపు స్థలం ప్లాట్లు మరియు రోడ్లలోకి విభజించబడినది. **సరిహద్దులు: తూర్పు:** మహమ్మద్ షౌకత్ పాషాకు చెందిన సైట్-30.6 అ.లు, **పడమర:** 18 అ.ల ఉమ్మడిదారిరోడ్, 30-6 అ.లు, **ఉత్తరం:** మహమ్మద్ యూసుఫ్‌కు చెందిన సైట్-59.0అ.లు, **దక్షిణం:** ఈ నెంబరులో వెండర్‌కు చెందిన మిగతా సైట్-59.0 అ.లు.

6.	9815448	శ్రీ ఆదిమూలం లక్ష్మినాథ్ (రుణగ్రహీత), శ్రీమతి సరిత మాధురి ఆదిమూలం (సహ-రుణగ్రహీత)	Rs.12,59,624/- & 18.08.2021	రూ. 7,00,000/- (రూపాయలు ఏడులక్షలు మాత్రమే)	రూ. 70,000/- (రూపాయలు డెబ్బైవేలు మాత్రమే)	భౌతికంగా	06.12.2024 నాటికి రూ. 21,95,263/- (రూపాయలు ఇరవైఒకలక్షల తొంబైఐదువేల రెండువందల అరవైమూడుమాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ : తూర్పుగోదావరి జిల్లా, పెద్దపురం సబ్-రిజిస్ట్రీ, రంగంపేట్ మండలం, వడిసలేరు గ్రామపంచాయతీ, వాడిసలేరు రెవెన్యూ గ్రామం జిరోయిటి ఆర్